క్లుప్తంగా

వైద్య శిబిరం నేడు

సంతమాగులూరు (అద్దంకి రూరల్): గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం సైదా చాంద్‌బీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొమ్మాలపాడులోని డాక్టర్స్ లేబరేటరీలో బీపీ, షుగర్, కిడ్నీ పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు గురువారం తెలిపారు. కొమ్మాలపాడు ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

నేడు ఉచిత షుగర్ పరీక్షలు

మార్టూరు: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక డాక్టర్స్ ఎక్స్‌రే ల్యాబ్‌లో గురువారం ఉదయం 7 గంటల నుంచి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు షేక్ మహ్మద్ షఫీ ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన రక్త పరీక్షలపై 30 శాతం రాయితీ ఇస్తామని చెప్పారు.

క్యాన్సర్ వైద్య శిబిరం రేపు

చీరాల రూరల్: ఒంగోలు ఎంఎస్ఆర్ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో ఈనెల 27న చీరాల ప్రభుత్వాసుపత్రిలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ వై. శివరామ కృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలలోపు రావాలని, గతంలో వైద్య సేవలు పొందిన వారు పాత రిపోర్టులను వెంట తీసుకురావాలని సూచించారు. వివరాలకు 9652066322, 7416217474 నంబర్లను సంప్రదించాలని కోరారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు గ్రౌండ్ ప్రాక్టీస్ ప్రారంభం



శిక్షణ ప్రారంభిస్తున్న రూరల్ ఎస్సై జనార్దన్

చీరాల అర్బన్: వీఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ అభ్యర్థులకు గ్రౌండ్ ప్రాక్టీస్‌ను బుధవారం ఈపూరుపాలెం ఆటోనగర్ ప్రాంతంలో నిర్వహించారు. రూరల్ ఎస్సై జనార్ధనరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఇటీవల జరిగిన కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని తదుపరి రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించే దేహదారుఢ్య పరీక్షలో ఉత్తీర్ణులయ్యేలా ముందుస్తుగా పీఈటీలచే మహిళలు, పురుషులకు శిక్షణ అందించారు. డైరెక్టర్ ఎస్.కోటేశ్వరరావు, పీఈటీ ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ కళాశాలకు ప్రశంస పత్రం



వేటపాలెం: సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు ప్రశంస పత్రం బుధవారం అందజేశారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కళాశాల నుంచి అత్యధిక మందికి ఓటు హక్కు కల్పించినందుకు కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశాల మేరకు జేసీ ప్రశంస పత్రాన్ని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె. జగదీష్‌బాబు అందుకున్నారు. ప్రిన్సిపాల్ ఎం. వేణుగోపాలరావు, సిబ్బందిని సెక్రటరీ వనమా రామ కృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు అభినందించారు.

ఫిజియోథెరపీతో స్వస్థత

బల్లికురవ: ఫిజియోథెరపీతో స్వస్థత పొందవచ్చని ఫిజియోథెరపిస్టు ఇందిరాప్రియదర్శిని అన్నారు. బుధవారం వైదన గ్రామంలోని భవిత కేంద్రంలో వ్యాయామం చేయించారు.

ఓటే వజ్రాయుధం



చీరాల: ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ సిబ్బంది



పర్చూరు బొమ్మల సెంటర్‌లో మానవహారం

● ఘనంగా ఓటర్ల దినోత్సవం

అద్దంకి: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని తహసీల్దార్ సుబ్బారెడ్డి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవంలో భాగంగా రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దారు కార్యాలయం నుంచి బస్టాండు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. రెవెన్యూ సిబ్బంది, రోటరీ క్లబ్‌ఆఫ్ శింగరకొండ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు, జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, రోటరీ క్లబ్ సభ్యులు, ఎస్సై, మన్నం త్రిమూర్తులు, పసుపులేటి ఆంజనేయులు, తమ్మన శ్రీనివాసరావు, చిన్ని మురళీకృష్ణ, షేక్ మహ్మద్ రఫీ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జె.పంగులూరు: ఓటు అమూల్యమైనదని, దాని వినియోగంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని గ్రామ రెవెన్యూ అధికారి చెంపయ్య అన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ అనంతలక్ష్మి, మహిళా పోలీస్ సంధ్య, యోహాను, వినోద్‌బాబు పాల్గొన్నారు.

పర్చూరు: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దారు నెహ్రూబాబు అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం నుంచి బొమ్మల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ లక్ష్మీదేవి, ఎంఈఓ నాగేశ్వరరావు, ఎలక్షన్ డీటీ వాసుదేవరావు, హెచ్‌ఎం ఈదర రాజశేఖర్, వీఆర్వోలు, వీఆర్ఏలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కారంచేడు: అర్హత కలిగిన యువతీ, యువకులు ఓటు హక్కు కలిగి ఉండాలని తహసీల్దారు పి. సుశీలాదేవి అన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతుల్లో అప్లికేషన్ పెట్టుకోవచ్చన్నారు.

వ్యాసరచనలో ప్రథమ బహుమతి

చీరాల అర్బన్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని జి.లోహితకు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని గెలుచుకుందని హెచ్‌ఎం బి.సాల్మన్‌రాజు బుధవారం తెలిపారు. బాపట్ల జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదగా ప్రశంసపత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. గైడ్ టీచర్‌గా పవని భానుచంద్రమూర్తి వ్యవహరించారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, డీఆర్వో లక్ష్మీశివజ్యోతి, డీఈఓ పి.వి.జె రామారావు, డీవైఈఓ ఎ.కిరణ్‌కుమార్‌లు అభినందించారు.



చినగంజాం: మానవహారం నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు



కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసపత్రాన్ని అందుకుంటున్న లోహిత



కొప్పరపాడులో ఓటర్లచే ప్రతిజ్ఞ చేయిస్తున్న వీఆర్వో



పంగులూరులో ప్రతిజ్ఞ చేస్తున్న ఓటర్లు

బల్లికురవ: ప్రభుత్వం 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తుందని కొప్పరపాడు వీఆర్వో యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: ఓటు హక్కు నమోదు చేసుకోవాలని బీజేపి పట్టణ అధ్యక్షుడు షేక్ కాలేషాబాబు అన్నారు. స్థానిక వాసవి జూనియర్ కళాశాలలో మంగమూరి సురేష్, యూత్ నాయకుడు హర్షవర్ధన్ పాల్గొన్నారు.

చీరాల: ఓటును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ యేసయ్య అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మాట్లాడారు. మేనేజర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్లు జి.శ్యామ్‌కుమార్, కె.కిరణ్‌కుమార్, వై.కోటేశ్వరమ్మ, గిరిజాకుమారి, జె.రామయ్య, జి.రేఖ పాల్గొన్నారు.

చినగంజాం: మండల తహసీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ బ్రహ్మయ్య, డీటీ జీ కోదండరాం, తహసీల్దార్ కార్యాలయం నుంచి రైల్వేగేట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. జెడ్పీ, కస్తూర్బా బాలికా విద్యాలయం బాలికలు నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎస్ఐ కట్టా అనూక్, పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): ఓటు ప్రాముఖ్యతను గుర్తించాలని తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో తహసీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో మానవహారం ఏర్పాటు చేశారు. డిప్యూటీ ఈఓ కిరణ్‌కుమార్, పాఠశాల, తహసీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేస్తే అవార్డులు



అవార్డు అందుకుంటున్న ఉప్పుమాగులూరు సెక్రటరీ సీహెచ్ వరప్రసాద్ రెడ్డి

బల్లికురవ: ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతలు గుర్తెరిగి అంకిత భావంతో సేవలు అందిస్తే అవార్డులు, రివార్డులు కైవసం చేసుకోవచ్చని సంతమాగులూరు ఏఎంసీ వైస్‌చైర్మన్, మండల పార్టీ కన్వీనర్ చింతల పేరయ్య అన్నారు. బుధవారం స్థానిక పరిషత్ కార్యాలయంలో 74 వ గణతంత్ర దినోత్స వేడుకలను ముందస్తుగా నిర్వహించారు. 20 సచివాలయాల్లో పనిచేస్తున్న వెల్ఫేర్, అగ్రికల్చర్, ఇంజినీరింగ్, డిజిటల్, సర్వేయర్, ఏఎన్‌యంలు, మహిళా పోలీస్, పశు సంవర్ధక శాఖ, వీఆర్‌వోలు, సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు గ్రామైక్య సంఘాల వీవో ఏలే, డేటా ఎంట్రీ ఆపరేటర్‌లలో 36 మందిని ఎంపిక చేసి మెమోంటో ప్రశంపత్రాలను అందజేశారు. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో సీహెచ్‌కృష్ణ, తహసీల్దార్ పి. సీతారత్నం, ఐసీడీఎస్ సీడీపీవో సుధ, ఎంఈవో బి.వీరరాఘవయ్య, ఈవోఆర్డీ జి. సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

అభివృద్ధికి అండగా నిలవండి



లబ్ధిదారునితో మాట్లాడుతున్న కృష్ణ చైతన్య

అద్దంకి: రానున్న ఎన్నికల్లో అద్దంకిలో వైఎస్సార్ సీపీని గెలిపిస్తే ఇంతకు మరింత అభివృద్ధి చేసి చూపుతామని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, పార్టీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఒకటో వార్డులో నాలుగో రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, ఆ వార్డు కౌన్సిలర్ కొత్తగొర్ల సుబ్బారావు(బాలు)తో కలిసి నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ పత్రాలను పంపిణీ చేశారు. చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా వైఎస్సార్‌సీపీకి మరో సారి పట్టడం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ గెలవడం ఖాయమని చెప్పారు. ఉగాది నుంచి ఫ్యామిలీ డాక్టర్ పథకం మొదలవుతుందని తెలిపారు. ఎవరు ఎన్ని మాట్లాడినా, కష్టపడిన నాయకునికి ఫలితం తప్పకుండా ఉంటుందన్నారు. ఊహాగానాలు, గిట్టని వారు చేసే ప్రచారం నమ్మవద్దన్నారు. తాను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నియమించిన నాయకుడినని, ఆయన చెప్పిన విధంగానే నడుచు కుంటానన్నారు. వైస్ చైర్మన్లు దేశు పద్మేశ్, కె. అనంతలక్ష్మి, ఎస్సీ సెల్ నాయకుడు పూనూరి నరేంద్ర, రమేశ్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ బాజీ వలి, కౌన్సిరల్లు కోటేశ్వరరావు, సుధీర్, వార్డు ఇన్‌చార్జి ఊడత్తు సురేశ్, నాయకుడు రోశయ్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

సంతమాగులూరు (అద్దంకి రూరల్): విధుల్లో నిర్లక్ష్యం వహించిన పంచాయతీ సెక్రటరీలకు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు బుధవారం ఎంపీడీవో సాంబశివరావు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఏల్చూరు 2, గురిజేపల్లి, కొమ్మాలపాడు, సజ్జాపురం, సంతమాగులూరు 1, వెల్లలచెరువు పంచాయతీ కార్యదర్శులకు.. కుందుర్రు, ఏల్చూరు 1, పాతమాగులూరు వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు షోకాజ్ నోటీసులు పంపించినట్లు తెలిపారు. నోటీసులు అందిన వెంటనే మండల కార్యాలయానికి వచ్చి సంజాయిషీ ఇవ్వాల్సిందిగా ఎంపీడీవో ఆదేశించారు.

కనీస వేతనం ఇవ్వాలి

అద్దంకి: కనీస వేతనం పెంచాలని కోరుతూ సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సీడీపీవో సుధకు వినతి పత్రం అందజేశారు. బకాయిలు ఇచ్చి, వేతనం రూ.26 వేలు చేయాలని కోరారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

మార్టూరు: మండలంలోని వలపర్లలో బుధవారం పర్చూరు సెబ్ అధికారులు వంద మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. సెబ్ ఎస్సై శివరాం ప్రసాద్ వివరాల ప్రకారం .. స్థానిక ముస్లిం కాలనీకి చెందిన షేక్ సులేమాన్ అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్నాడనే వార్తల నేపథ్యంలో మద్యం బాటిళ్లు అతని ఇంటి వద్ద గుర్తించినట్లు తెలిపారు.

ఏడుగురు జూదరులు అరెస్ట్

పర్చూరు: మండల పరిధిలోని బోడవాడ మందగుంటలో పేకాట శిబిరంపై ఎస్పీ ఏఎస్ఐ శ్రీనివాసరావు దాడి చేసి ఏడుగురుని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద స్వాధీనం చేసుకున్న రూ.11300 నగదును స్థానిక పర్చూరు స్టేషన్లో అప్పగించినట్లు ఎస్సై జీవీ చౌదరి బుధవారం తెలిపారు. అయితే తమ వద్ద రూ. 86000 నగదు దొరికితే పోలీస్ స్టేషన్లో రూ. 11300 ఇవ్వడం ఏమిటని వారు ఉన్నతాధికారులకు తెలిపినట్లు సమాచారం.

సాగు భూముల పరిశీలన

కారంచేడు: ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పంట సమృద్ధిగా ఉందని, మంచి దిగుబడులు వస్తున్నాయని పర్చూరు ఏడీఏ ఎన్. మోహనరావు అన్నారు. బుధవారం స్వర్ణ, కారంచేడు ఆర్‌బీకేల పరిధిలోని వరి సాగు భూములను పరిశీలించారు. ఎకరా విస్తీర్ణంలో 35 బస్తాల దిగుబడులు వచ్చాయని రైతులు తెలిపారు. ఇలాంటి పదద్ధతులు పాటించాలని ఆయన సూచించారు. వ్యవసాయాధికారి కె. శివనాగప్రసాద్, ఆర్‌బీకేల సిబ్బంది, వీహెచ్‌ఏలు, వీఏఏలు పాల్గొన్నారు.

అధికారులు, నాయకులతో ఆమంచి సమావేశం

మార్టూరు: వైఎస్సార్ సీపీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పలు శాఖలు, సచివాలయ అధికారులతో సమావేశమై పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో మండల నాయకులు, గ్రామ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి పలు పనులు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు.

నేడు ఇంకొల్లులో ఆమంచి పర్యటన

ఇంకొల్లు (చినగంజాం): నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ గురువారం మండలంలోని ఇంకొల్లులో ప్రజా సమస్యల తెలుసుకునే నిమిత్తం పర్యటించనున్నట్లు మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఒక ప్రకటలో తెలిపారు. ముందుగా ఆయన పావులూరు పొలిమేర ఆంజనేయ స్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమాలలో పాల్గొని, అనంతరం ఇంకొల్లు టౌన్‌లో పర్యటిస్తారని తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, కన్వీనర్‌లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బెల్లం ఊట ధ్వంసం

చీరాల: మండలంలోని బోయినవారిపాలెం శివారు ప్రాంతంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం ఈపూరుపాలెం రూరల్ పోలీసులు దాడులు నిర్వహించారు. భూమిలో దాచి ఉంచిన 1200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్సై జనార్దన్ తెలిపారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు

అద్దంకి రూరల్: రిపబ్లిక్‌డే సందర్భంగా శింగరకొండ సమీపంలోని కె.ఆర్.కె డిగ్రీకళాశాలలో రంగవల్లుల పోటీ నిర్వహించారు. అధ్యాపకురాలు పీవీ హేమలత మాట్లాడుతూ వృక్షశాస్త్ర ఆధారిత పుష్ప చిత్రాలతో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందిస్తాయన్నారు. బహుమతులు అందజేశారు.

ఉద్యోగాలకు 8 మంది ఎంపిక

చీరాల: స్థానిక చీరాల ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం బెంగళూరుకు చెందిన టాప్ అకాడమీ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించగా.. ఎనిమిది మంది ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ పి.రవికుమార్ తెలిపారు. కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధులు సూఫియాన్ ఖాన్, షాహిద్ ఆధ్వర్యంలో రాత పరీక్షలు, సాంకేతిక నైపుణ్యంపై పరీక్ష నిర్వహించారు.

అలరించిన మువ్వన్నెల జెండా



మార్టూరు సెంటర్‌లో త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మార్టూరు: జాతీయ రహదారిపై బుధవారం 300 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. రిపబ్లిక్ డే సందర్భంగా స్థానిక శ్రీ హర్షిణి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు 300 అడుగుల పొడవుగల త్రివర్ణ పతాకాన్ని పాఠశాల నుంచి స్టేట్ బ్యాంక్ సెంటర్ వరకు ప్రదర్శనగా తరలించి సెంటర్‌లో మానవ హారాన్ని నిర్వహించారు.

పది విద్యార్థులు మెరిట్ సాధించాలి

ఇంకొల్లు (చినగంజాం): దాతలందించిన సహకారాన్ని అందిపుచ్చుకొని పదో తరగతి విద్యార్థులు మెరిట్ మార్కులు సాధించాలని పర్చూరు డిప్యూటీ ఈఓ కిరణ్‌కుమార్ అన్నారు. ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు జెడ్పీటీసీ భవనం శ్రీలక్ష్మి బుధవారం ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ అందజేశారు. పాఠశాలలోని మొత్తం 99 మంది విద్యార్థులకు ఆమె స్టడీ మెటీరియల్‌ను సొంత నిధులతో అందజేశారు. హెచ్‌ఎం శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ భవనం శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ హయేషాబుడే, ఎంపీటీసీ రావి పేరయ్య, సయ్యద్ సుభాని పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ పూజ

చీరాల అర్బన్: స్థానిక ఓంకార క్షేత్రంలో బుధవారం ఆలయ రాజగోపురం, కాలభైరవ, చండీశ్వర, దక్షిణామూర్తి, రాహుకేతువులు, బలిపీఠం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రామానంద సరస్వతి, అచ్యుతుని రాజేష్ దంపతులు, టి.సత్యనారాయణ పాల్గొన్నారు.

సమరయాత్ర జయప్రదం చేయాలి

చీరాల రూరల్: రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ తలపెట్టిన సమరయాత్రను జయప్రదం చేయాలని నాయకులు పేర్కొన్నారు. స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. పి. మనోజ్ కుమార్, బి. ఆర్య పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

అద్దంకి: చెట్టును అనుకుని ఉన్న విద్యుత్ స్తంభం పైన పడటంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన కొత్తకొటికలపూడిలో మంగళవారం చోటు చేసుకుంది. తన్నీరు తిరుపతయ్య ఇంటి ముందున్న ఖాళీ కరెంటు స్తంభం పక్కనే (వైర్లు లేని) ఆనుకుని ఉన్న చెట్టును కొడుతున్నాడు. ఈ క్రమంలో చెట్టు కొంత తెగిన తరువాత ఒక్కసారిగా స్తంభంపై పడటంతో అది తిరుపతయ్యమీద పడి గాయాలపాలయ్యాడు. అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

పేకాట శిబిరంపై దాడి

బల్లికురవ: పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో అద్దంకి ఎస్ఈబీ ఎస్సై కె. శ్రీనివాసరావు బుధవారం దాడులు నిర్వహించారు. కొప్పరపాడు నుంచి కొమ్మినేనివారిపాలెం వెళ్లే రోడ్డులో చెరువు కట్టపై పేకాట ఆడుతుండగా 6 గురు జూదరులను 4 బైకులను రూ. 2510 నగదు స్వాధీనం చేసుకున్నారు.

పొలాలకు సాగర్ నీరు ఇవ్వాలి

జె.పంగులూరు: పొలాలకు సమృద్ధిగా అందే వరకు సాగర్ నీటిని ఇవ్వాలని, రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తల్లపనేని రామారావు కోరారు. గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల, ప్రస్తుతం మెట్టపైర్లు మొక్కజొన్న మిర్చి పంటలు బెట్టకు వస్తున్నాయని, ఇప్పుడు నీటి అవసరం ఎంతో ఉందన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, సాగు చేసిన రైతులు ఇప్పుడు పంటలకు సాగునీరు సక్రమంగా ఇవ్వకపోతే పూర్తిగా నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. మండల పరిధిలోని తూర్పు కొప్పెరపాడు, తక్కెళ్ళపాడు, చందలూరు, నూజిళ్లపల్లి, కొండమూరు తదితర గ్రామాల్లో మిర్చి, మొక్క జొన్న సాగుచేసే పొలాలకు ప్రస్తుతం నీటి అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాల్లో సుమారు 2500 ఎకరాల్లో మిర్చి సాగు చేశారని సుమారు 2000 ఎకరాల్లో మొక్కజొన్న కూడా సాగు చేశారని తెలిపారు. తక్షిణం ఈ పంటలకు సాగరు నీరు అవసరం అని తెలిపారు. ఎన్ఎస్పీ అధికారులను అడిగినప్పుడు బుధవారం నుంచి 300 క్యూసెక్కుల నీటిని పమిడిపాడు మేజర్‌కు ఇస్తున్నామని తెలిపారు.